

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు


# తెలంగాణ జీవగడ్డ

ఎడిటర్:
మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక








ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , బుధవారం 11-03-2026 సంపుటి :02 సంచిక : 160 పేజీలు :04 వెల : 3.00


## గిరిజనులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి

### ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క


హైదరాబాద్, మార్చి 10: రాబోయే మూడేళ్లలో శాశ్వత భవనాలు లేని అన్ని గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు నిర్మిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఇవాళ(మంగళవారం) వివిధ శాఖల అధికారులు, మంత్రులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశమై, హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరుపై




2 లో


## అవమానాలు ఇంకెంత కాలం భరించాలి

### కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ మంత్రి జీవన్ రెడ్డి



జగిత్యాల, మార్చి 10: కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ మంత్రి జీవన్ రెడ్డి పార్టీ మార్పుపై పలు కీలక వ్యాఖ్యలు చేయడంతో జగిత్యాలలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కాంగ్రెస్ పార్టీలో కొనసాగడంపై పునరాలోచనలో ఉన్నానని, అవమానాలు ఇంకెంత కాలం భరించాలని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సమయం, సందర్భం వచ్చినపుడు నిర్ణయం తీసుకుంటానని, మంగళవారం జగిత్యాల కేంద్రంలోని ఇందిరా భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో మాట్లాడారు. ఇటీవల పార్టీ మారుతున్నారన్న ప్రచారంపై మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. ఏ అంశమైనా మీకు తెలియకుండా జరగదు, మున్సిపల్ ఎన్నికల ఫలితాల రోజే ఇక్కడ పరిస్థితి గురించి చెప్పాను, భవిష్యత్‌లో కాంగ్రెస్ పార్టీలో కొనసాగాలా? వద్దా అన్న నిర్ణయం త్వరలో చెబుతా అన్నారు.పార్టీ మార్పుపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. నేను ఏ నిర్ణయం తీసుకున్నా, కార్యకర్తలకు సంప్రదించి మీడియా ద్వారానే వెల్లడిస్తానని అన్నారు. ఇదిలా ఉంటే.. గత కొంత కాలంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ (బీఆర్ఎస్ నుంచి వచ్చినవారు)కు ప్రాధాన్యత ఇవ్వడం, మున్సిపల్ ఎన్నికల పరిణామాలపై జీవన్ రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు తనను సంప్రదించారని వార్తలు వచ్చిన నేపథ్యంలో, ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.




## 13న రైతుల ఖాతాల్లోకి పీఎం కిసాన్ నిధులు



దేశంలోని కోట్లాది మంది అన్నదాతలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పీఎం కిసాన్‌కు సంబంధించిన 22వ విడత నిధులు.. ఈ నెల 13న రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. దేశ వ్యాప్తంగా రూ.9.32 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2000 వేల చొప్పున జమ కానున్నాయి. అస్సాంలోని గువాహటి వేదికగా నిర్వహించే కార్యక్రమంలో పీఎం-కిసాన్ నిధులను విడుదల చేయనున్నట్లు వ్యవసాయశాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. ప్రతి ఏటా మూడు దఫాలుగా రూ.2 వేల చొప్పున మొత్తం రూ.6వేలు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఈ ఏడాది మొత్తం రూ.19వేల కోట్ల నిధులు విడుదల చేయనున్నారు.గత ఏడాది నవంబర్ 19వ తేదీన 21వ విడత పీఎం-కిసాన్ నిధులు విడుదల చేశారు. ఈ పథకం ద్వారా దేశంలో పదకొండు కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. ఇప్పటి వరకు 21 విడతల్లో రూ.4 లక్షల కోట్లకు పైగా అన్నదాతలకు ఈ నిధులు అందించబడ్డాయి. కాగా, ఏపీ ప్రభుత్వం ఇదే సమయంలో పీఎం-కిసాన్‌తో కలిపి అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేస్తున్న విషయం తెలిసిందే.


## మూసీ పేరుతో మూటల వేటకు వ్యతిరేకం

హైదరాబాద్, మార్చి 10: అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీల అమలుకు చట్టబద్ధత కల్పించాలని అసెంబ్లీలో ప్రైవేట్ బిల్లు ప్రవేశపెడతామని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం ఈ బడ్జెట్ ద్వారా ఎంత కేటాయించారో బహిర్గతమవుతుందన్నారు. ఈ బడ్జెట్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి 60 శాతం సమయం అయిపోతుందని తెలిపారు. మంగళవారం గండిపేటలో బీఆర్ఎస్ కేడర్‌తో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వాన్ని ఎలా ప్రశ్నించాలో తాము విశ్లేషణ చేసుకున్నామన్నారు.అలాగే అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహాలపై సైతం చర్చించామని పేర్కొన్నారు. ఇక ప్రభుత్వం చేసే అంకెల గారడీలపై కూడా విశ్లేషించామని తెలిపారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో అసెంబ్లీ కమిటీలు ఏమీ లేవని ఆయన వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అసెంబ్లీ నడపాలని లేదని చెప్పారు. అందుకే తూతూ మంత్రంగా ఈ అసెంబ్లీ సమావేశాలను నడుపుతుందంటూ కేటీఆర్ మండిపడ్డారు.ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో మొదట క్యాబినెట్ సమావేశంలోనే చట్టబద్ధత కలిపిస్తామని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటిందన్నారు. కానీ ఇచ్చిన హామీలకు చట్టబద్ధత ఏమైందంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకై అసెంబ్లీలో నిలదీస్తామన్నారు. ప్రభుత్వంలోని అవినీతి తిమింగలాలను వదిలిపెట్టబోమని కుండబద్దలు కొట్టారు. తిమింగలాల అవినీతిపై అసెంబ్లీలో ప్రస్తావిస్తామన్నారు. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని.. కానీ ఆ పేరుతో మూటల వేటకే తాము వ్యతిరేకమని కేటీఆర్ మండిపడ్డారు.త్వరలో అసెంబ్లీ సమావేశాలు..మార్చి 16 నుంచి 30వ తేదీ వరకు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో అధికార పార్టీని ఇరుకున పెట్టేందుకు ప్రతిపక్షాలు సమాయత్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో వాటిని బలంగా తిప్పికొట్టేందుకు అధికార పార్టీ నేతలు సిద్ధమవుతున్నారు.

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక



# మహిళా ఆరోగ్యంపై మహత్తర ముందడుగు




మహిళా ఆరోగ్యంపై మహత్తర ముందడుగు ఒక క్యాన్సర్ వైద్యుడిగా దశాబ్దాలుగా పని చేస్తున్న నేను ఈ కాన్సర్ ఎంతటి నష్టం కలిగిస్తుందో చూశాను, అలాగే ఆధునిక వైద్యం సాధించిన గొప్ప విజయాలను కూడా చూశాను. 14 ఏళ్ల బాలికల కోసం దేశవ్యాప్తంగా..మహిళా ఆరోగ్యంపై మహత్తర ముందడుగుఒక క్యాన్సర్ వైద్యుడిగా దశాబ్దాలుగా పని చేస్తున్న నేను ఈ కాన్సర్ ఎంతటి నష్టం కలిగిస్తుందో చూశాను, అలాగే ఆధునిక వైద్యం సాధించిన గొప్ప విజయాలను కూడా చూశాను. 14 ఏళ్ల బాలికల కోసం దేశవ్యాప్తంగా 'హ్యూమన్ పాపిలోమా వైరస్' (హ్పూవ) ఉచిత టీకా కార్యక్రమాన్ని ఇటీవల భారత ప్రభుత్వం ప్రారంభించింది. ఈ నిర్ణయం దేశ ప్రజారోగ్య చరిత్రలో ఒక గొప్ప మైలురాయిగా నిలుస్తుందనడంలో సందేహం లేదు. భారత ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం నాకు ఎంతో సంతోషాన్ని, గర్వాన్ని కలిగిస్తోంది. ప్రభుత్వం ఎంతో దూరదృష్టితో నిర్వహిస్తోన్న ఈ కార్యక్రమం కేవలం ఒక వ్యాక్సినేషన్ ప్రక్రియ మాత్రమే కాదు. ఇది ఎంతోమంది భారతీయ యువతుల ఆరోగ్యాన్ని, భవిష్యత్తును రక్షించే దిశగా తీసుకున్న గొప్ప ముందడుగు.చాలా కాలంగా సర్వైకల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) నిశ్శబ్దంగా విస్తరిస్తూ, దేశంలో పెద్ద ఆరోగ్య సమస్యగా మారింది. ఇది మన భారతీయ మహిళల్లో కనిపించే రెండో అత్యంత సాధారణ క్యాన్సర్. ఈ వ్యాధికి సంబంధించి ప్రతి ఏడాది దాదాపు 80 వేల కొత్త కేసులు నమోదవడమేగాక, 42వేల మందికి పైగా మహిళలు ప్రాణాలు కోల్పోతున్నారు. అయితే ఈ సర్వైకల్ క్యాన్సర్ కేసులలో చాలా వరకూ పూర్తిగా నిరోధించగలిగినవే. సుమారు 80 శాతం కంటే ఎక్కువ సర్వైకల్ క్యాన్సర్ కేసులు అధిక ప్రమాదం కలిగిన హ్పూవ వైరస్‌ల వల్లనే వస్తాయి. ముఖ్యంగా హెచ్‌పీవీ16తో పాటు హెచ్‌పీవీ18 అనే వైరస్ రకాలే ఈ దీర్ఘకాలిక ఇన్ఫెక్షన్‌కు కారణం.వ్యాధి వచ్చాక చికిత్స చేయడం కంటే, వ్యాధి రాకుండా ముందే నివారించడం ఉత్తమం. కాబట్టి భారత్ ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టింది. ప్రతి ఏడాది 1.2 కోట్ల మంది బాలికలకు టీకాలు అందించాలనే ప్రభుత్వ నిర్ణయం ఎంతో ప్రశంసనీయమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అందజేస్తోన్న గార్డాసిల్ వ్యాక్సిన్ హెచ్‌పీవీ 6, 11, 16, 18 రకాల వైరస్‌ల నుంచి మహిళలకు రక్షణ ఇస్తుంది. ఎంతో ఖర్చుతో కూడిన ఈ టీకాను మూడు నెలల పాటు నిర్ణీత ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో పూర్తి ఉచితంగా అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమాన్ని మరింత పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించడానికి ఖౌ×చీ అనే డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోంది.్యన్సర్ వైద్య నిపుణులుగా పరిశోధనల్లో మేం తెలుసుకున్నది ఏమిటంటే, లైంగిక జీవితం ప్రారంభం కావడానికి ముందే బాలికలకు ఈ టీకాను ఇవ్వడం చాలా అవసరం. ఎందుకంటే హెచ్‌పీవీ ఇన్ఫెక్షన్ తెలియకుండానే వస్తుంది. ఒక్కసారి ఈ వ్యాధికి గురైతే తర్వాత దాన్ని పూర్తిగా తొలగించలేం. ఈ టీకా చాలా సురక్షితమైనది, ఎంతో ప్రభావవంతమైనది. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే 50 కోట్లకు పైగా డోసులు ఇచ్చి, పూర్తిగా పరీక్షించబడిందిఈ చరిత్రాత్మక టీకా కార్యక్రమ నిర్వహణను ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. గర్భాశయ క్యాన్సర్ నివారణపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన 'క్వాడ్ క్యాన్సర్ మూన్‌షాట్' వంటి అంతర్జాతీయ వేదికల్లో ఈ కాన్సర్ (ముందస్తుగా సర్వికల్ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, తక్కువ ఖర్చుతో చికిత్స, టీకాల అందుబాటు వంటి అంశాలు)పై ప్రస్తావించారు. ఎంతో దృఢ సంకల్పం, కార్యదీక్ష ఉంటే తప్ప ఇలాంటి కార్యక్రమం అమలు సాధ్యం కాదు. ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం కోసం +ఖజఊ (ప్రపంచవ్యాప్తంగా టీకాల అందుబాటును పెంచేందుకు పనిచేసే అంతర్జాతీయ సంస్థ) నుంచి 2.6 కోట్ల టీకా డోసులు పొందడం చూస్తే, ఈ కార్యక్రమ నిర్వహణకు భారత ప్రభుత్వం ఎంతగా కృషి చేస్తోందో

# గిరిజనులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి



హైదరాబాద్, మార్చి 10: రాబోయే మూడేళ్లలో శాశ్వత భవనాలు లేని అన్ని గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు నిర్మిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఇవాళ(మంగళవారం) వివిధ శాఖల అధికారులు, మంత్రులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశమై, హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరుపై సమీక్షించారు.20 కేజీల గంజాయి అక్రమ తరలింపు.. నలుగురి అరెస్ట్వెలుగుమట్ల బాధితుల సమస్యపై కవిత ఆగ్రహం.. ప్రభుత్వంపై తీవ్రపెరిగిన వెండి, బంగారం ధరలు.. ప్రస్తుతం ఎలా ఉన్నాయంటే'తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు కలిపి నిర్మించే అవకాశాలు పరిశీలించాలి. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. అదే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ఉపాధి కల్పించే కోర్సులు ప్రవేశపెట్టాలి. గ్లోబల్ సమ్మిట్‌లో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలతో ఏటీసీ కోర్సులు ప్రారంభిస్తాము. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక మైనింగ్ ట్రైబల్ ఏజెన్సీల ద్వారానే జరగాలి' అని భట్టి విక్రమార్క వెల్లడించారు.'ఐటీడీఏల సహకారంతో గిరిజనులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి. తెలంగాణ పర్యాటక రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలి. కవ్వాల్, శ్రీశైలం టైగర్ జోన్ల అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి. ప్రభుత్వం ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధిపై చర్యలు తీసుకుంటుంది.డ్రగ్స్ మహమ్మారి నివారణకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. డ్రగ్స్ దుష్ప్రభావాలపై కళారూపాల ద్వారా యువతకు అవగాహన కల్పించాలి' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో న్యాయాధికారులను అనుమానిస్తే సహించేది లేదు

న్యూఢిల్లీ: పశ్చిమబెంగాల్‌లో ఎస్ఐఆర్ పక్రియలో న్యాయాధికారులను అనుమానించడంపై సుప్రీంకోర్టు మంగళవారంనాడు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. న్యాయవ్యవస్థపై అనుమానాలు వద్దని, న్యాయాధికారులు ఓవర్ టైం పనిచేసి ఓటర్ల జాబితాను పరిశీలిస్తుంటే వారిపై అనుమానాలు వ్యక్తం చేయడం సరికాదని సీజేఐ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు.జ్యుడిషియల్ అధికారులను కోర్టు నియమించడంపై ప్రశ్నలు లేవనెత్తుతూ దాఖలైన తాజా పిటిషన్లపై విచారణ సందర్భంగా సీజేఐ మండిపడ్డారు. 'న్యాయాధికారులను ప్రశ్నించే సాహసం చేయవద్దు. ఇంతకంటే వాళ్ల నుంచి ఎలాంటి త్యాగాలు మీరు కోరుకుంటున్నారు? తొలిగించిన ఓటర్లకు సంబంధించిన కేసులను పరిశీలించేందుకు న్యాయాధికారులు ఓవర్ టైమ్ పనిచేస్తున్నారు. వారిని అనుమానించే చర్యలను సహించేది లేదు' అని అన్నారు.ఓటర్ల జాబితా నుంచి తమను తొలగించారంటూ వస్తున్న అభ్యర్థనలను పరిశీలిస్తున్న న్యాయాధికారులకు తగిన లాజిస్టిక్ సపోర్ట్ అందించాలని ఎన్నికల కమిషన్, మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. ఓటర్లను భారీగా తొలగిస్తున్నారనే ఆరోపణలపై బెంగాల్ ప్రభుత్వం, ఈసీ మధ్య జరుగుతున్న పోరును చూస్తే ఇరువర్గాల మధ్య విశ్వాస లోటు ఉందనిపిస్తోందని కూడా కోర్టు




అభిప్రాయపడిందిహైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులు, మాజీ న్యాయమూర్తులతో అప్పిలేట్ ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు తాజా ఆదేశాల్లో పేర్కొంది. జ్యుడిషియల్ అధికారులు నిరాకరించిన ఓటర్లు ఈ ట్రిబ్యునల్స్‌కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపింది. ట్రిబ్యునల్స్‌కు సేవలందించేందుకు అంగీకరించిన మాజీ ప్రధాన న్యాయమూర్తులు, మాజీ న్యాయమూర్తులకు గౌరవ వేతనాన్ని నిర్ణయించాలని కోల్‌కతా హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను సుప్రీంకోర్టు కోరింది. ఎన్నికల కమిషన్‌తో సంప్రదించి గౌరవ వేతానాన్ని నిర్ధారించాలని, ఈసీ దానిని చెల్లిస్తుందని తెలిపింది.

# ఎల్పీజీపై ఆందోళన వేళ.. కేంద్రం కీలక నిర్ణయం

ఇరాన్ యుద్ధం భారత్‌లో చమురు ఆందోళనలు రేకెత్తిస్తోంది. దేశ ప్రజలకు ఇంధన, గ్యాస్ కొరత ఏర్పడకుండా కేంద్రం చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలోనే మంగళవారం ప్రధాని నరేంద్రమోదీ కీలక భేటీ నిర్వహించారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురితో చర్చలు జరిపారు. ఎల్పీజీ ఉత్పత్తులు, సరఫరాపై సమీక్ష జరిపారు. ఇరాన్ యుద్ధం సామాన్యులపై ప్రభావం చూపకూడదని ప్రధాని మోదీ మంత్రులకు తెలిపారు.అలాగే యుద్ధంతో ఉత్పన్నమయ్యే అంతరాయాల గురించి చర్చించారని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరోవైపు పరిశ్రమల నుంచి గ్యాస్‌ను మళ్లించడం ద్వారా ప్రజలకు గ్యాస్ కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. గతంలో ఇరవై ఒక్క రోజుల తర్వాత బుకింగ్‌లు జరిగేవి, ఇప్పుడు25 రోజులకు పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలానే ఎల్పీజీ ఉత్పత్తిని 10 శాతం పెరిగిందని కేంద్ర వర్గాలు తెలిపాయి.ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ యుద్ధంతో హర్మూజ్ జలసంధి నుంచి నౌకల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు కృత్రిమ కొరత కలగకుండా కేంద్రం ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్(జుూహీూ) ప్రయోగించింది. బ్లాక్ మార్కెటింగ్, నిల్వలను నియంత్రించే ఉద్దేశంతో పెట్రోలియం శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. గతంలో దాదాపు రెండున్నర లేదా మూడు రోజుల్లో వినియోగదారులకు గ్యాస్ సరఫరా జరిగేది, ప్రస్తుత పరిస్థితుల్లో కూడా అదే సమయం పడుతుందని వర్గాలు తెలిపాయి. అన్ని శుద్ధి కర్మాగారాలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయి, దేశవ్యాప్తంగా ప్రతిరోజూ దాదాపు 60 లక్షల సిలిండర్లు సరఫరా అవుతున్నాయని కేంద్ర వర్గాలు చెబుతున్నాయి.



తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక




## ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్

# అగ్రస్థానంలోనే స్మృతి మంధాన

ఐసీసీ తాజాగా వన్డే ర్యాంకింగ్స్ జాబితాను విడుదల చేసింది. టీమిండియా స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన తన అగ్రస్థానాన్ని మరోసారి నిలబెట్టుకుంది. ఆ తర్వాతి స్థానాల్లో సౌతాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్(782), బెత్ మూనీ(749) ఉన్నారు.ఇంటర్నెట్ డెస్క్: ఐసీసీ తాజాగా వన్డే ర్యాంకింగ్స్ జాబితాను విడుదల చేసింది. టీమిండియా స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన తన అగ్రస్థానాన్ని మరోసారి నిలబెట్టుకుంది. ఇటీవలే భారత మహిళల జట్టు ఆస్ట్రేలియాలో పర్యటించిన విషయం తెలిసిందే. టీ20 సిరీస్‌ను కైవసం చేసుకున్న టీమిండియా.. వన్డే, టెస్ట్ సిరీస్‌ను కోల్పోయింది. దీంతో తాజగా ర్యాంకింగ్స్ పలు కీలక మార్పులు చోటు చేసుకున్నాయి.స్మృతి మంధాన 790 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. ఆ తర్వాతి స్థానాల్లో సౌతాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్(782), బెత్ మూనీ(749) ఉన్నారు. టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ 652 పాయింట్లతో ఎనిమిదో స్థానంలో యథాతథంగా నిలిచింది. మరో స్టార్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ ఒక స్థానం కిందకి పడిపోయి 635 పాయింట్లతో 12వ స్థానానికి పరిమితమైంది. ఇక బౌలింగ్ విభాగంలో ఆసీస్ ప్లేయర్ అలానా కింగ్ 775 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. తాజా ర్యాంకింగ్స్‌లో న్యూజిలాండ్ మహిళా ప్లేయర్లు చరిత్ర సృష్టించారు. ఆ జట్టు ప్రస్తుతం జింబాబ్వేతో మూడు వన్డేల సిరీస్ ఆడుతోంది. ఇప్పటికే 2-0తో ఆధిక్యంలో ఉంది. జట్టు కొత్త కెప్టెన్ అమేలీయా కెర్ బంతి, బ్యాట్ రెండింటితోనూ మెరిసింది. తొలి మ్యాచ్‌లో నాలుగు వికెట్లు తీసిన ఆమె.. రెండో మ్యాచ్‌లో ఏడు వికెట్లు తీసి చరిత్ర సృష్టించింది. మహిళల వన్డేల్లో ఏడు వికెట్లకు పైగా తీసిన ఏడో ప్లేయర్‌గా కెర్ నిలిచింది. ఈ ప్రదర్శనతో బౌలర్ల జాబితాలో ఆమె ఐదు స్థానాలు ఎగబాకి 600 పాయింట్లతో 11వ స్థానానికి చేరుకుంది. అలాగే వన్డే ఆల్‌రౌండర్ ర్యాంకింగ్స్‌లో ఒక స్థానం పెరిగి ఐదో స్థానంలో నిలిచింది. కివీస్ జట్టులోని బ్రూకీ హాలిడే ఎనిమిది స్థానాలు ఎగబాకి 11వ స్థానానికి చేరుకోగా, మాడీ గ్రీన్ నాలుగు స్థానాలు మెరుగుపరుచుకుని 22వ స్థానానికి చేరుకుంది.

టీ20 ర్యాంకింగ్స్‌లో..

ఇక తాజా మహిళల టీ20 ర్యాంకింగ్స్‌లో కూడా పలు మార్పులు చోటు చేసుకున్నాయి. శ్రీలంక బ్యాటర్ హాసిని పెరీరా అద్భుత ప్రదర్శనతో 15 స్థానాలు ఎగబాకి 28వ స్థానానికి చేరుకుంది. దులానీ17 స్థానాలు ఎగబాకి 72వ స్థానానికి చేరుకుంది. బౌలింగ్‌లో విభాగంలో పాకిస్థాన్ ప్లేయర్ సాదియా ఇక్బాల్ 743 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతుంది. ఆ తర్వాతి స్థానాల్లో అన్నాబెల్ సదర్లాండ్(729), సోఫీ ఎకల్‌స్టన్(727) ఉన్నారు.











## మరోసారి మాస్ మహారాజా

# సినిమాలో మిల్కీ బ్యూటీ!

మాస్ మహారాజా రవితేజ సరసన 'బెంగాల్ టైగర్'లో నటించింది మిల్కీ బ్యూటీ తమన్నా  ఆ తర్వాత మళ్ళీ వాళ్ళ కాంబినేషన్ రిపీట్ కాలేదు. నిజం చెప్పాలంటే... తమన్నా తెలుగులో సినిమాలు బాగా తగ్గించేసింది. ఈ మధ్య కాలంలో ఆమె 'ఓదెల' (నాంవశ్రీఖు) సీక్వెల్‌లో శివయోగిని పాత్రను పోషించింది. ఆ సినిమా ఆ స్థాయి విజయాన్ని మాత్రమే అందుకుంది. గత కొంతకాలంగా తమన్నా పూర్తి స్థాయి పాత్రల కంటే ఐటమ్ సాంగ్స్ మీద దృష్టి ఎక్కువ పెడుతోంది. తక్కువ వర్కింగ్ డేస్‌లో ఎక్కువ పారితోషికం పొందే ఛాన్స్ అందులోనే ఉంటుంది. పైగా బాలీవుడ్ సినిమాల్లో ఐటమ్ సాంగ్స్ చేస్తే వచ్చే పేరు అంతాఇంతా కాదు. ఆమె అలా ఐటమ్ సాంగ్స్ నటించిన చిత్రాలు మంచి విజయాన్ని అందుకోవడంతో ప్రతి ఒక్క నిర్మాత తమన్నాను అలాంటి పాటలు చేయమని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో తమన్నా... రవితేజ సినిమాలో నటించబోతోందనే వార్త టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది.సినిమా నటీనటులుప్రస్తుతం రవితేజ 'ఇరుముడి' అనే సినిమాలో నటిస్తున్నాడు. అందులో ప్రియ భవానీ శంకర్ హీరోయిన్. ఇదే సినిమాలో ఓ ప్రముఖ పాత్ర కోసం మేకర్స్ తమన్నాను సంప్రదించారని తెలుస్తోంది. ఆమె పారితోషికానికి సంబంధించిన చర్చలు ఫలప్రదమైతే... అధికారికంగా ఆ విషయాన్ని అతి త్వరలోనే రివీల్ చేస్తారు. ఇప్పటికే సెట్స్ మీద ఉన్న ఈ సినిమాను శివ నిర్వాణ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. సో... తమన్నా ఈ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఖచ్చితంగా ప్రాజెక్ట్‌కు అది ఉపయోగపడే అంశమే అంటున్నాయి ట్రేడ్ వర్గాలు.

